ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ అనుసరించే విధానాలు అన్నీ మానవాళి ప్రథమం అనే సూత్రంతో రూపుదిద్దుకుంటాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ జీ7 ఔట్ రీచ్ సదస్సులో చెప్పారు.
2. G 7 సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి అనేక మంది ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు జరిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ని ఈరోజు కలుసుకుంటారు.
3. నీట్ పరీక్షకి సంబంధించి జరిగే మో సాల పట్ల విద్యార్థులు , తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలని జాతీయ పరీక్షల సంస్థ కోరింది.
4. ఫిఫా ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌లో ఫ్రాన్స్, సెనెగల్ ను ఓడించింది. ICC మహిళల క్రికెట్ ప్రపంచ కప్పులో ఈరోజు భారత జట్టు, నెదర్లాండ్స్ జట్టుతో తలపడుతుంది.

**PM - OUTREACH SUMMIT:**

ఫ్రాన్స్‌లోని ఎవియన్ నగరంలో జరుగుతున్న జి-7 శిఖరాగ్ర సదస్సులో భాగంగా నిన్న జరిగిన "కొత్త భాగస్వామ్యాల ఏర్పాటు అంతర్జాతీయ సంఘీభావ పునర్ నిర్మాణం" అనే ఉన్నత స్థాయి ఔట్రీచ్ సెషన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. రోజురోజుకూ ఒకదానితో ఒకటి ముడిపడుతున్న ప్రస్తుత ప్రపంచంలో, అంతర్జాతీయ భాగస్వామ్యాల ఏర్పాటుకు దేశాల మధ్య 'నమ్మకం' అత్యంత కీలకమైనదని ప్రధాని ఈ సందర్భంగా నొక్కి చెప్పినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. భారత్ ఎల్లప్పుడూ 'మానవత్వమే ప్రథమ ప్రాధాన్యత' అనే విధానాన్ని అనుసరిస్తుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ సౌర కూటమి, విపత్తు నిరోధక మౌలిక వసతుల కూటమి, గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్, మిషన్ లైఫ్, 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) వంటి భారత్ నేతృత్వంలోని విభిన్న అంతర్జాతీయ కార్యక్రమాల్లో ఈ విధానమే ప్రతిబింబిస్తోందని ఆయన వివరించారు. అంతర్జాతీయ భాగస్వామ్యంపై భారతదేశానికి ఉన్న దార్శనికత 'వసుధైక కుటుంబకం' అంటే.. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే సనాతన తత్వంలో

ముడిపడి ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ సమ్మేళిత విధానం వల్లే ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు భారతదేశం తక్షణమే స్పందించి సహాయం అందిస్తోందని, శ్రీలంకలో తుపాను, ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం, మొజాంబిక్‌లో వరదలు, లేదా జమైకాలో హరికేన్ వచ్చినప్పుడు భారత్ ముందంజలో ఉండి స్పందించిందని ఆయన గుర్తుచేశారు. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే తమ ప్రభుత్వ మంత్రం ఆర్థిక సమానత్వం, ఆరోగ్య భద్రత, డిజిటల్ గుర్తింపు, సాంకేతికత ఆధారంగా ప్రజల సాధికారత, మహిళల నేతృత్వంలోని అభివృద్ధిలో చెప్పుకోదగ్గ ఫలితాలను సాధించిందని వివరించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు అనేవి కేవలం 'దాత-గ్రహీత' ధోరణి దాటి, పరస్పర సంఘీభావం సమాన భాగస్వామ్య దిశగా సాగాలని ప్రధాని అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ చట్టాల పట్ల గౌరవం లేకపోవడమే అంతర్జాతీయ సంఘీభావానికి అతిపెద్ద అడ్డంకి అని ఆయన స్పష్టం చేశారు.

NSD

**PM BILATERAL MEETING:**

జి-7 సదస్సు వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీల మధ్య జరిగిన భేటీపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందిస్తూ.. భారత్-కెనడా సంబంధాలలో కనిపిస్తున్న సానుకూల ధోరణిని ఇరు దేశాల నేతలు స్వాగతించారని, లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్, లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్, మెటలర్జికల్ బొగ్గుకు సంబంధించిన వాణిజ్య ఒప్పందాలతో కూడిన ఆర్థిక సహకార పురోగతిని వారు సమీక్షించారు. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో జరిగిన సమావేశంలో, 'విజన్ 2035' కింద భారత్-బ్రిటన్ సంబంధాల పురోగతిని ప్రధాని మోదీ సమీక్షించారు. వాణిజ్యం, రక్షణ, సాంకేతికత, విద్య ప్రజల మధ్య సంబంధాల విస్తృతిని ఇరు నేతలు స్వాగతించారని, 'మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన విద్యా భాగస్వామ్యం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ.. బెంగళూరులో యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్, ముంబైలో యూనివర్సిటీ ఆఫ్ యార్క్ బ్రిస్టల్ క్యాంపస్‌ల ఏర్పాటులో ఇటీవలి పురోగతిని ప్రస్తావించారు. అనంతరం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పశ్చిమ ఆసియా ప్రాంతంలో శాంతి, భద్రతలు, స్థిరత్వాన్ని

పెంపొందించడానికి చర్చలు, దౌత్య విధానాలు, అంతర్జాతీయ చట్టాల పట్ల గౌరవం, సార్వభౌమాధికారం ప్రాంతీయ సమగ్రత ఎంతైనా అవసరమని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. హార్ముజ్ జలసంధి ద్వారా నిరంతరాయంగా, సురక్షితంగా నౌకాయానం, వాణిజ్య వ్యాపారాలు సాగాలని ఇరుపక్షాలు పిలుపునిచ్చాయి. ఈ ఏడాది ఈ ఇద్దరు నేతలు కలుసుకోవడం ఇది మూడవసారి కావడం గమనార్హం. కెన్యా అధ్యక్షుడు విలియం రుటోతో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసితో జపాన్ ప్రధానమంత్రి సనాయ్ తకైచితో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్‌తో కూడా ప్రధాని మోదీ సమావేశమయ్యారు.

NSD

**PM TRUMP MEETING**:

జి-7 శీర్షికా సదస్సు అత్యంత కీలక దశకు చేరుకోవడంతో ఫ్రాన్స్ దేశంలోని ఎవియన్ నగరం నేడు అంతర్జాతీయ దౌత్యానికి ప్రధాన కేంద్రంగా నిలిచింది. ఈ సదస్సులో భారతదేశం 'భాగస్వామ్య దేశం'గా పాల్గొంటున్న నేపథ్యంలో.. సదస్సు పక్కనే ఈ రోజు జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ల అత్యంత ప్రాధాన్యత కలిగిన ద్వైపాక్షిక భేటీపైనే ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి అంతా కేంద్రీకృతమై ఉంది. గత ఏడాది ఫిబ్రవరిలో వాషింగ్టన్ డీసీలో కలుసుకున్న తర్వాత.. ఈ ఇద్దరు ప్రపంచ నేతల మధ్య ముఖాముఖిగా జరుగుతున్న మొదటి సమావేశం ఇదే కావడం గమనార్హం. ప్రధానమంత్రి ఈరోజు జి-7 సదస్సులో భాగంగా మరికొన్ని కీలక సమావేశాలలో కూడా పాల్గొననున్నారు. ప్రపంచ ఆరోగ్య పరిరక్షణ, అభివృద్ధి రంగాలలో సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు జి-7 దేశాలు భారతదేశంతో పాటు పలు భాగస్వామ్య దేశాలతో కలిసి వరుసగా వినూత్న చొరవలను ప్రకటించాయి.

NSD

**NTA DG-NEET**:

నీట్ పునఃపరీక్షల నేపథ్యంలో.. మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అటు తల్లిదండ్రులను, ఇటు అభ్యర్థులను హెచ్చరించింది. ఈ మేరకు ఎన్‌టీఏ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పందిస్తూ.. టెలిగ్రామ్ యాప్‌లో కొందరు మోసగాళ్లు ప్రత్యేక ఛానళ్లను నడుపుతూ, రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాన్ని ముందే ఇస్తామనే నకిలీ హామీలతో 14 వేల నుండి 25 వేల రూపాయల వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపింది. అయితే నీట్ పునఃపరీక్షకు సంబంధించి ఎలాంటి

ప్రశ్నపత్రం లీక్ కాలేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. పరీక్షకు ముందే చాటింగ్ జరిగినట్లు చూపిస్తున్న కొన్ని నకిలీ ప్రూఫ్ వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయని, వాటిని నమ్మవద్దని పేర్కొంది. ఈ నెల 21వ తేదీన జరగనున్న నీట్ యూజీ 2026 పునఃపరీక్ష నేపథ్యంలో.. ప్రభుత్వం ఆన్‌లైన్ మెసేజింగ్ సోషల్ మీడియా యాప్ టెలిగ్రామ్ పై ఈనెల 22వ తేదీ వరకు ఆంక్షలు విధించింది.

NSD

**NADDA-PHARMA MEET**:

భారతదేశం అందరికీ అందుబాటు ధరల్లో, సులభంగా లభించే, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తూనే.. అంతర్జాతీయ స్థాయిలో ఫార్మా, మెడ్‌టెక్ ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా ఎదిగేందుకు అన్ని అర్హతలతో సిద్ధంగా ఉందని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. ఫార్మా మెడ్‌టెక్ రంగాలలో ఆవిష్కరణలపై నిర్వహించిన రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సమావేశానికి తాను అధ్యక్షత వహించినట్లు ఆయన ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించారు. ఈ సమావేశంలో భాగంగా.. భారతదేశంలో పరిశోధన-అభివృద్ధి ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేయడం, ఫార్మాస్యూటికల్స్, బయోలాజిక్స్, వైద్య పరికరాల రంగాలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, క్లినికల్ రీసెర్చ్‌ను మరింత విస్తృతం చేయడం, ప్రపంచ స్థాయి పోటీని తట్టుకోగల ఆరోగ్య సంరక్షణ పరిశ్రమను నిర్మించడం వంటి కీలక అంశాలపై తాము సుదీర్ఘంగా చర్చించినట్లు కేంద్ర మంత్రి జె.పి. నడ్డా వివరించారు.

NSD

**BHUPENDER - STUBBLE BURNING**:

కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఈ రోజు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి పంట వ్యర్థాల నిర్వహణపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ దాని పరిసర ప్రాంతాలలో వాయు నాణ్యత నిర్వహణ నేపథ్యంలో, పంట కొయ్యల దహనాన్ని నివారించే అంశంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఢిల్లీ -ఎన్‌సీఆర్ పరిధిలో వాయు కాలుష్యాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా.. పంట వ్యర్థాలను అత్యంత పకడ్బందీగా నిర్వహించడం, వాటిని నిరంతరం

పర్యవేక్షించే మార్గాలపైనే ఈ సమీక్షా సమావేశంలో ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించారు.

NSD

**FIFA WORLD CUP**:

ఫిఫా ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌లో నిన్న రాత్రి అమెరికాలోని న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన గ్రూప్-ఐ ఆరంభ మ్యాచ్‌లో ఫ్రాన్స్ జట్టు 3-1 గోల్స్ తేడాతో సెనెగల్‌పై అద్భుత విజయం సాధించింది. అంతకుముందు, లాస్ ఏంజిల్స్‌లోని సోఫి స్టేడియంలో జరిగిన గ్రూప్ ఆఫ్నర్ మ్యాచ్‌లో ఇరాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య హోరాహోరీ పోరు సాగింది. తీవ్ర ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ 2-2 గోల్స్‌తో డ్రాగా ముగిసింది.

NSD

**T20 WC - IND VS NED**:

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఈ రోజు లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో జరగబోయే గ్రూప్-ఎ రెండో పోరులో భారత మహిళల జట్టు నెదర్లాండ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభం కానుంది. గతేడాది ఆదివారం బర్మింగ్‌హామ్‌లో జరిగిన తమ తొలి ఆరంభ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై 64 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

NSD

**WOMEN'S HOCKEY - IND VS JPN**:

మహిళల హాకీలో.. ఆక్లాండ్‌లోని నార్త్ హార్బర్ నేషనల్ హాకీ సెంటర్‌లో నిన్న జరిగిన 'ఎఫ్ఐహెచ్ హాకీ మహిళల నేషన్స్ కప్ న్యూజిలాండ్ 2026' గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో భారత జట్టు 2-1 గోల్స్ తేడాతో జపాన్‌ను ఓడించింది.

NSD

**PM - OUTREACH SUMMIT:**

Prime Minister Narendra Modi addressed the Outreach Session on "'Forging New Partnerships and Rebuilding International Solidarity", at the G7 Summit in Evian, France yesterday. Ministry of External Affairs informed that during the session the Prime Minister underscored the importance of 'trust' in building international partnerships especially in an increasingly interconnected world. During the

meeting, the Prime Minister also highlighted that India has always followed a humanity first approach. He said this is reflected in India-led initiatives such as the International Solar Alliance, the Coalition for Disaster Resilient Infrastructure, the Global Biofuel Alliance, Mission LiFe, and the Ek Ped Maa Ke Naam campaign. He further said that India's vision of international partnership is rooted in the timeless philosophy of 'Vasudhaiva Kutumbakam' - the world is one family. The Prime Minister further added that this inclusive approach has also led India to be the first responder when natural disasters have struck various parts of the world - be it a cyclone in Sri Lanka, earthquake in Afghanistan, floods in Mozambique or hurricane in Jamaica. Speaking about India's inclusive and sustainable growth, Mr Modi elaborated that its mantra of "Sarv Jan Hitaye, Sarv Jan Sukhaye" had led to appreciable results in fostering financial inclusion, health security, digital identity, technology-led empowerment of people and women-led development. The Prime Minister also noted that international partnerships should move beyond the donor-recipient paradigm to one of solidarity and equal ownership. He also stated that lack of respect for international law was the biggest hurdle to building international solidarity, and needed to be addressed as a priority.

**PM BILATERAL MEETING:**
Prime Minister Narendra Modi undertook extensive diplomatic outreach on the sidelines of the G7 Summit in Evian, France, holding bilateral meetings with leaders from Canada, United Kingdom, and UAE yesterday. He also met and interacted with leaders of several other countries on the sidelines of the G7 meeting. The Ministry of External Affairs said that, during their meeting, Prime Minister Modi and his Canadian counterpart Mark Carney welcomed the positive momentum in India-Canada relations and reaffirmed their commitment to building a forward-looking strategic partnership. The two leaders reviewed progress in economic cooperation, including commercial arrangements relating to Liquefied Natural Gas (LNG), Liquefied Petroleum Gas (LPG) and metallurgical coal. They expressed satisfaction over the ongoing negotiations for a Comprehensive Economic Partnership Agreement, with both sides aiming to conclude the pact this year. The leaders also welcomed growing cooperation in science and technology, defence, finance and migration. During his meeting with British Prime Minister Keir Starmer, Prime Minister Modi reviewed the progress in India-UK relations under Vision 2035. The Ministry of External Affairs said that the two leaders welcomed cooperation across trade, defence, technology, education and people-to-people ties, and looked forward to the early implementation of the Comprehensive Economic and Trade Agreement. They also expressed satisfaction over the strong education partnership between the two countries, noting the recent progress in establishing campuses of British universities in India, including the University of Liverpool in Bengaluru and the

Universities of York and Bristol in Mumbai. Prime Minister Modi also met UAE President Sheikh Mohamed bin Zayed Al Nahyan on the sidelines of the G7 Summit. During the meeting, the Prime Minister Modi underscored the importance of dialogue, diplomacy and respect for international law, sovereignty and territorial integrity in advancing enduring peace, security and stability in the West Asia region. The two sides called for continued free, safe and unimpeded navigation, trade and commerce through the Strait of Hormuz. This was the third meeting between the two leaders this year. Prime Minister Modi also met Kenyan President William Ruto. Egyptian President Abdel Fattah El-Sisi Japanese Prime Minister Sanae Takaichi.

**PM TRUMP MEETING**:

The French city of Evian remains the epicenter of global diplomacy today as the G7 Summit enters its crucial phase. With India participating as a Partner Country, all eyes are firmly set on a highly anticipated bilateral meeting between Prime Minister Narendra Modi and US President Donald Trump, scheduled for later today on the sidelines of the summit. This marks the first face-to-face meeting between the two leaders since they last met in Washington D.C. in February 2025. Besides his meeting with the US President, Prime Minister Modi is also scheduled today to participate in the G7 working sessionస్. The G7 nations have announced a series of initiatives to strengthen global health and development cooperation, with several partner countries, including India.

**NTA DG-NEET**:

National Testing Agency (NTA) has urged parents and candidates to beware of scammers ahead of NEET examinations. In a social media post, NTA said that scammers on Telegram are running channels demanding money ranging from 14 thousand to 25 thousand rupees with claims of sharing the re-exam paper. It clarified that there is no leaked paper for the re-exam. It said that fake "proof" videos showing chats from before the exam are also being circulated.

**NADDA-PHARMA MEET**:

Union Minister for Chemicals and Fertilizers Jagat Prakash Nadda today said that India is well-positioned to emerge as a global hub for Pharma and MedTech innovation while ensuring affordable, accessible, and quality healthcare for all. In a social media post, Mr Nadda said that he chaired the Consultative Committee Meeting of the Ministry of Chemicals and Fertilizers on Innovation in the Pharma and MedTech Sectors. The Minister said that during the meeting he deliberated on strengthening India’s Research and Development and innovation ecosystem, promoting innovation in pharmaceuticals, biologics, and medical devices,

enhancing clinical research, and building a globally competitive healthcare industry.

**BHUPENDER - STUBBLE BURNING**:

Environment, Forest and Climate Change Minister Bhupender Yadav today held a detailed review along with Agriculture and Farmer's Welfare Minister Shivraj Singh Chouhan on crop residue management. The meeting also discussed prevention of stubble burning in the context of Air Quality Managementin Delhi-NCR and adjoining areas. In a social media post, the Minister said that the review was focused on ways and means to efficiently and effectively manage and monitor and crop residue in a bid to combat air pollution in the Delhi-NCR region.

**FIFA WORLD CUP**:

In Football, France defeated Senegal 3-1 in the opening game of Group I of FIFA World Cup 2026 at New Jersey Stadium last night. Earlier, Iran secured a hard-fought 2-2 draw against New Zealand in their opening match at SoFi Stadium in Los Angeles. In another fixture, Uruguay and Saudi Arabia played out a 1-1 draw in their opening clash in Miami. Belgium and Egypt also shared the points with a 1-1 draw in their Group G opener at the Seattle Stadium.

**T20 WC - IND VS NED**:

In Women's Cricket, India will take on Netherlands in their second Group A clash of ICC Women's T20 World Cup at Headingley in Leeds today. The match is scheduled to begin at 7 PM, Indian Time. Harmanpreet Kaur-led Women in Blue will look to continue their winning streak after beating Pakistan by 64 runs in their opening match in Birmingham on Sunday.

**WOMEN'S HOCKEY - IND VS JPN**:

In Women's Hockey, India defeated Japan 2-1 in their second Pool A match of the FIH Hockey Women's Nations Cup New Zealand 2026 at the North Harbour National Hockey Centre in Auckland yesterday. With this win, India secured a spot in the semi-finals, having won both their pool games so far.